# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :299 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 30-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న **నమస్తే హైదరాబాద్** తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

**Ph: 9912580066**


**పాఠకులు మరియు ప్రకటనకర్తలకు శ్రీ విశ్వ వసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.. ఎడిటర్ నమస్తే హైదరాబాద్**



# నైపిడోలో తాజా ప్రకంపనలు

# ఆగని ప్రకంపనలు

నైఫిడో: మయన్మార్ చిగురుటాకులా వణికిపోతోంది. మయన్మార్‌ను కుదిపేసిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 1,002కి చేరుకోగా, క్షతగాత్రుల సంఖ్య 2,376కు చేరింది. తాజాగా శనివారం మధ్యాహ్నం 2.50 గంటలకు మరోసారి మయన్మార్ రాజధాని నైఫిడో లో భూప్రకంపనలు సంభవించాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైనట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే (%ఖూ+టా%) తెలిపింది. శుక్రవారంనాడు ఇదే ప్రాంతంలో భూకంపతాకిడికి తీవ్ర నష్టం జరగగా, తాజా ప్రకంపకనల ప్రభావం ఏమేరకు ఉందనేది వెంటనే తెలియలేదు.మయన్మార్‌ను కేవలం 11 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు శుక్రవారంనాడు కుదిపేశాయి. తొలి భూకంపం తీవ్రత 7.7గా, రెండో భూకంపం తీవ్రత 6.4గా నమోదైంది. దీంతో భారీ విధ్వంసం చేటుచేసుకుంది. పలు భవంతులు, వంతెనలు, చారిత్రక కట్టడాలు పేకమేడల్లా కుప్పకూలాయి. రోడ్లు, హైవేలు ఘోరంగా దెబ్బతిన్నాయి. 15 లక్షల మంది జనాభాతో మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలే ఈ భారీ విధ్వంసానికి కేంద్ర స్థానంగా నిలిచింది. తాజా సమాచారం ప్రకారం ఈ విలయంలో 1,002 మంది ప్రాణాలు కోల్పోగా, 2,300 మందికి పైగా గాయపడినట్టు, శిథిలాలను తొలగిస్తుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారిక ప్రకటన వెలువడింది. అయితే ఈ సంఖ్య 10,000కు దాటవచ్చని యూఎస్‌జీఎస్ అంచనా వేస్తోంది. పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లో కూడా శుక్రవారం భూప్రకంపనలతో పలు ఇళ్లు, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలు కంపించిపోయాయి. సుమారు 9 మంది మృతి చెందినట్టు చెబుతున్నారు.

# వారిని పట్టించుకోవద్దు.. సీఎం రేవంత్ హాట్ కామెంట్స్



కొడంగల్: తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో%ా% ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. ఇవాళ(శనివారం) కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని%ా% మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

హైదరాబాద్: హైదరాబాద్‌లో శనివారం నాడు కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్‌లో గల కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య ఓ విషయంలో వాగ్వాదం జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి భయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కాల్పుల ముందు అసలు ఏం జరిగిందనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. కాల్పుల సంఘటనకు సబంధించి సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కాల్పులకు కారణమైన ఇద్దరు దుకాణాదారుల మధ్య పాతకక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# బీసీల జనాభా తగ్గించారు.. రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్



కామారెడ్డి: బీసీల బిల్లులను కేంద్రం ప్రభుత్వం ఆమోదించేలా బీజేపీ నేతలు ఒత్తిడి తేవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ జాగృతి , యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో ఇవాళ(శనివారం) బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. రౌంట్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ చేసిన కులసర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాలు, కులాల వారీగా రేవంత్ ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు 2లో

# సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



సూర్యాపేట : సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. ఇవాళ(శనివారం) మెల్లచెరువు, 2లో

# ప్రధానికి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ: సముద్ర గర్భం నుంచి ఖనిజాలను వెలికితీసే 'ఆఫ్‌షోర్ మైనింగ్' ను వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ 2లో





NH paper 30-03-25 (4).pmd 1 3/30/2025, 1:03 AM

# బీసీల జనాభా తగ్గించారు..
# రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్

చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ, 58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవులు ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 50 శాతం పరిమితి మించింది కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ప్రధానికి రాహుల్ లేఖ

గాంధీ లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ తీరప్రాంతాల వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించాలన్న కేంద్ర నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌లకు టెంటర్లను తక్షణమే రద్దు చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీరప్రాత ఎకోసిస్టమ్ దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధికి గండిపడుతుందంటూ కోస్తాతీరంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వివిధ వృత్తుల వారు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించిన కాజిపేట్ టిడిపి కార్యకర్తలు




కాజిపేట్ మార్చి 29 నమస్తే హైదరాబాద్43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు దా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ వేసి పండుగ వాతావరణం లో ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాల గడుస్తున్నాయని , పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, రైతులకు, కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రారంభించడంలో తెలుగుదేశం పార్టీ మొదట ప్రారంభించిందని, ఎన్టీఆర్ ఆశయాలను గా నారా చంద్రబాబునాయుడు అవలంబిస్తున్నారని, అందుకే తెలుగువారు ఎన్టీఆర్ మరువలేరని, వారి అడుగుజాడల్లో నడుస్తున్నారని ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కలమాల మహేందర్, జవ్వాజి నరేందర్, గాజుల నరేందర్, రాము, వినయ్, వెంకటేష్, రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం- పుట్ట రజనీకాంత్
## తెలుగుదేశం పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్

ధర్మసాగర్ మార్చ్ 29నమస్తే హైదరాబాద్ ఎదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించారు.
వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం తెలుగు ప్రజలు ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుంది నేడు తెలుగుదేశం పార్టీ 43 వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో పుట్ట రజనీకాంత్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మజ్జిగ పంపిణీ మరియు



కేకే కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, మేకల రమేష్, ఎల్లయ్య, ఆరూరి రాజు, కలకోట రమేష్, కొట్టే దామోదర్, అశోక్ రెడ్డి, కే వెంకటేష్, సిద్ధి రాములు, అనిల్ నాగవల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు

# దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన అవసరం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : దేశాభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎంతో అవసరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, వీడియో కాలనీ, జె.పి నగర్ , దోవా కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులు , సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984 లోనే కోరిందని మెజారిటీ లేకపోవడం వలన కాలేదని, జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎన్నికల ఖర్చు తగ్గింపు,ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు, స్వీడన్,దక్షిణాఫ్రికా,%ఖూూ% మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్థారని గుర్తు చేసారు, 2024 లోక్సభ ఎన్నికల అంచనా వ్యయం : ?1.35 లక్ష కోట్లని, జమిలి ఎన్నికల వల్ల ?4.5 లక్ష కోట్లు మిగులుతాయి, (%+ఞూ%లో 1.5%) శాతం అని పేర్కొన్నారు, మొదటి దశలో లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించి తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు, దీనికోసం ఆర్టికల్ 82%ూూ%, 83, 172, 327 రాజ్యాంగ సవరణలు అవసరమన్నారు, దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయి కానీ స్థానిక పార్టీల ప్రాముఖ్యత ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు, అన్ని అనుకులంగా జరిగితే 2029 నాటికి అమలు చేస్తే, 2034 నాటికి పూర్తి స్థాయిలో అమలు అవ్వడానికి అవకాశం ఉందన్నారు, ప్రపంచపటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే మోదీ గారి ధ్యేయమని ,ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని , ఇక ముందు కూడా ఏంచేసినా దేశాభివృద్ధి కోసమేనన్నారు,ప్రతి కాలనీ,బస్తీ లలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్ , మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, , ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్,వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్,అంకమ్మ చౌదరి పాల్గొన్నారు.

# 64 చెరువులను సుందరశోభితంగా తీర్చిదిద్దుతాం

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువుల ను సుందర శోభిత వనంలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం మియపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐ జి యు ఎస్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ల వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా సుందరికరణ పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి



సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు., చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య,నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ గౌడ్, మల్లెష్ గౌడ్ , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి చెందిన ఎడెల్లి శీను వారి కూతురి సోనీ అనారోగ్య కారణలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ చెక్కును చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ధర్మపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్, యూత్ అధ్యక్షుడు ఎడెల్లి మధు, దోపటి రవి, దౌపటీ నరసయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్, తదితరులు, పాల్గొన్నారు

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నమస్తే హైదరాబాద్,(శేరిలింగంపల్లి ): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా. వెంకటేష్ గౌడ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సామా భూపాల్ రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జెపి నగర్ లోని ఎన్ టి ఆర్ విగ్రహానికి, సిద్దిక్ నగర్ పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజల ఆదరాభిమానాలను పొందుతూవస్తోంది అంటే అందుకు కారణం ఈ సమాజమే దేవాలయం, ఈ ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు, నిరుపేద ప్రజలను ఆర్థిక,రాజకీయ,సామాజిక రంగాలలో అభివృద్ధి పదంవైపు నడిపించాలని, ముఖ్యంగా స్త్రీలకు పురుషవతో సమానంగా హక్కులను కల్పిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఒక గొప్ప ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అదికొద్ది నెలల్లోనే గెలిచి అధికారంలోకి వచ్చి ప్రజల ఆదరాభిమామాలను పొందిన యుగ పురుషుడని అలాంటి ఎన్టీఆర్ ఆశయాలను తూచా తప్పక పాటిస్తూ తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పదం వైపు ఒక విజన్ తో పనిచేసి అభివృద్ధిని చేసి చూపిస్తున్న వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. కన్నతల్లి లాంటి మన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. అనంతరం కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కృషి ఉంటే సాధించలేనిది లేదు అని స్వర్గీయ నందమూరి తారక రామారావు , నారా చంద్రబాబునాయుడు గారు చెప్పడమే కాక చేసి చూపించారు అని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల మన్ననలను పొందుతూ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగ వాతావరణంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని ఇందుకు మియాపూర్ 108 డివిజన్ తెలుగు యువత నిర్వహించిన ఈ 43 కేజీల కేక్ కటింగ్ అనేది మామూలు విషయం కాదు అని ఇది తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులకు గొప్ప స్ఫూర్తిని కలగజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి యాదవ్ ,విజయ్ కృష్ణ, కోటేశ్వరరావు ,పోలిన సుబ్బారావు, అట్లూరి చిట్టిబాబు, ఆనంద్, ఈశ్వర్ గౌతమ్, శ్రవణ్ నల్లమల రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన. ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ మార్చి 29 నమస్తే హైదరాబాద్ ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామానికి చెందిన పలువురు కొద్ది నెలల క్రితం వివిధ అనారోగ్య కారణాలతో వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థిక భారం తో స్థానిక గ్రామ యువజన నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేపించి ధర్మసాగర్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# కబ్జాకు గురైన సమాధుల స్థలాన్ని సందర్శించిన ముస్లిం వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సర్వే నెంబర్ 1,10,11 ప్రభుత్వ సీలింగ్ భూమిలో ఉన్న స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైందని తెలుసుకొని శుక్రవారం ముస్లిం వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుసేని స్మశానం వాటిక స్థలాన్ని సందర్శించి కబ్జాకు గురైన ఈ సమాధుల స్థలాన్ని సాధించేవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సాధిస్తామన్నారు ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దిన్, మేడ్చల్ కాన్స్టెన్సీ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఖలీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ మజార్ , జమీల్, బర్ల నాగరాజు అన్సారి జమాల్ భాయ్, ఇబ్రహీం%శీ%, కరీం తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం మాదాపురం దుబ్బ తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లకావత్ కిషన్ వారి తల్లి అనారోగ్యంతో మరణించగా. శనివారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కిషన్ ఇంటి దగ్గరికి వెళ్లి వారి తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్ , మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, తదితరులు,పాల్గొన్నారు ,



# అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర పంచాంగాల పంపిణి

## ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని విశ్వావసు నామ సంవత్సరం నూతన పంచాంగాలను రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ ఐదు అంగాలతో కూడుకున్నదే పంచాంగమని మన స్థితి, గతుల్ని నిర్ధారించిదే తెలుగు సంవత్సరాది ఉగాది అని అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజలందరికి శుభాలు కలగాలని,ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

వన్ నేషనల్.. వన్ ఎలక్షన్...

వన్ నేషనల్.. వన్ ఎలక్షన్ అనేది ఎన్నికల వ్యాయాన్ని తగ్గించే లక్ష్యంతో, దేశంలో అన్ని ఎన్నికలు ఒకే రోజు లేదా నిర్దీష్ట కాలవ్యవదిలో సమఖా లీకరించడానికి భారత ప్రభుత్వం సన్నద్ధం అవ్వాలని ఈసందర్బంగా పలువురు వ్యాఖ్యాన్నించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాపాక రాంబాబు,కోశాధికారి రోహిణి,ఎస్ వి ఎస్ శాస్త్రి, బాలకృష్ణ, భాస్కర్, సురేంద్ర శర్మ, బాలభాస్కర్, సుబ్బలక్ష్మి, రాజేశ్వరి,రామనాధం నరహరి ప్రసాద్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మార్చి 29 (నమస్తే హైదరాబాద్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ %డ% బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జక్కా వెంకట్ రెడ్డి పీర్జాదిగూడ ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ విశ్వవసునామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలని, శ్రీ విశ్వవసునామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని, సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు వారి ఆశలు,ఆశయాలు నెరవేరాలని అని అన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ మార్చి 29 (నమస్తే హైదరాబాద్ ): హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు

# అన్ని మతాలకు,కులాలకు అనుకూలం కాంగ్రెస్ పార్టీ

## డిఎన్ఎస్ఎస్ కు సంబంధించిన వార్త కథనం అమెరికాలో వైరల్ కావడంపై డిఎన్ఎస్ఎస్ హర్షం

## కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

## దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య



**నమస్తే హైదరాబాద్ :** :అన్ని మతాలకు,కులాలకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని, కాంగ్రెస్ పార్టీ కులాలు,మతాలు అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయదని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గాని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు అన్ని మతాలకు అనుకూలంగా పరిపాలన కొనసాగిస్తున్నారని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎలాగైతే ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు సమ న్యాయం చేసాడో అదేవిధంగా కేంద్రంలో కానీ రాష్ట్రంలోగాని అన్ని మతాలకు అన్ని కులాలకు సమ న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అని,ఉదాహరణకు ఇటీవల జరిగిన ఎలక్షన్లలో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో ఉన్న 50 శాతం రిజర్వేషన్లు మించరాదన్న కోర్టు తీర్పును కొట్టివేసి కుల గణను చేపట్టి జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ఎస్సీ వర్గీకరణ చేపడతామని,ముస్లింలకు,గిరిజనులకు రిజర్వేషన్ పెంచుతామని అలాగే రాష్ట్రంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తూ కుల గణను చేపట్టి పార్లమెంటుకు పంపించి ఎస్సీ వర్గీకరణ చేపట్టారని,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల కార్పొరేషన్లకు నిధులు కేటాయించారని తెలిపారు.విద్య,వైద్యానికి అధిక బడ్జెట్ కేటాయించారని,కేంద్రంలో రాహుల్ గాంధీ వస్తే అన్ని మతాలకు అన్ని కులాలకు న్యాయం జరుగుతుంది వారు అన్నారు.ఇటీవల బీజేపీ పై డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు అమెరికా దేశంలో పేపర్ క్లిప్పింగ్ తెగ వైరల్ అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయాలి

## డీసీసీబీ జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు

**నమస్తే హైదరాబాద్ :** :డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయాలని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు. శనివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై,సంఘాల అంతర్గత సమస్యల పరిష్కారం పై,ప్రభుత్వ జివో 44 అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం హన్మకొండ డిసిఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజీవ రెడ్డిని చైర్మన్ కండువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిఓ నీరజ,హన్మకొండ డిసిఓ సంజీవ రెడ్డి,జనగాం డిసిఓ రాజేందర్ రెడ్డి,ములుగు డిసిఓ సర్దార్ సింగ్,సీఈఓ వజీర్ సుల్తాన్,జీఎం ఉష శ్రీ,డైరెక్టర్ జగన్ మోహన్ రావు, డిజిఎం అశోక్,మహబూబాద్ ఏఆర్ సయ్యద్ గౌస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.






# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువును పెంచాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ఎస్పి విజ్ఞప్తి




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసం పథకానికి ఏప్రిల్ 5వ తేదీ చివరి గడువును మరో 15 రోజులు పొడిగించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసం పథకానికి యువతీ,యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులు కులం, ఆదాయం,నివాసం సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకున్నారని, దరఖాస్తుదారులకు మీసేవ కేంద్రాల నిర్వాహకులు చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా సకాలంలో సర్టిఫికెట్లు అందించకుండా కాలయాపన చేయడంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకునే దరఖాస్తుదారులు ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రకటించినప్పటి నుండి సంబంధించిన సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను మీ సేవ కేంద్రాలలో స్టేషనరీ సరిగా లేకపోవడంతో మీసేవ కేంద్రాల నిర్వహకులు దరఖాస్తుదారులకు సరైన సమాధానం చెప్పకుండా సంబంధిత తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లండి,తహసిల్దార్ కార్యాలయం వారు మీసేవ కేంద్రాలకు వెళ్ళండని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ దరఖాస్తుదారులను ఇటు మీసేవ కేంద్రాల చుట్టూ అటు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు తప్ప సకాలంలో దరఖాస్తు దారులకు సంబంధించిన సర్టిఫికెట్లు అందించడంలో మీసేవ కేంద్రాల నిర్వహకులు,తహసిల్దార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని అన్నారు. ప్రభుత్వం ఎవరి పేరున మీసేవ కేంద్రం కేటాయించిందో వారే మీసేవ కేంద్రంలో ఆపరేటర్ గా ఉండి ప్రజలకు సంబంధించిన సర్టిఫికెట్లు మీ సేవలో నమోదు చేయవలసి ఉండగా మీసేవ కేంద్రం పై సరైన అవగాహన లేని వారు మీ సేవ కేంద్రాలలో ఆపరేటర్ గా ఉండడం వలన ప్రజలు దరఖాస్తుదారులు అనేకమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై జోక్యం చేసుకొని మీసేవ కేంద్రాల పై సరైన పర్యవేక్షణ చేసి మీసేవ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు.రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించిన సర్టిఫికెట్లు సకాలంలో అందే అవకాశం లేనందున రాష్ట్ర ప్రభుత్వం మానవీయకోణంతో రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# వికోట మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావన దినోత్సవ వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** :వికోట మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు,మాజీ జడ్పీటీసీ చౌడప్ప, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు ఏఎం రంగనాథ్,పార్టీ సెక్రటరీ ఈశ్వర్,యువనాయకులు దీరజ్ ల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా తొలుత టీడీపీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్ కోసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ మండల ఆధ్యక్షులు ఏఎం రంగనాథ్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలనే సదుద్దేశ్యంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని నాటి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎంతోమంది పేదలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందారని, ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఐటీడీపి నాయకులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**నమస్తే హైదరాబాద్ :** జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు.ఏఐసీసీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గలోని కార్పొరేటర్ గుండేటి నరేందర్ నివాసంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి నిర్వహించారు.ఈ సందర్బంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఏఐసీసి ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట,పరకాల,పాలకుర్తి నియోజకవర్గాల్లో ప్రతి మండలానికి కో ఆర్డినేటర్ ను నియమించడం జరిగిందని అన్నారు.ప్రతి మండలాల్లోనూ స్థానిక నాయకులతో కలిసి ఏప్రిల్ 2వ తారీఖున కార్యక్రమాన్ని ప్రారంభించి పాదయాత్ర చేయాలని అన్నారు.సంవత్సరం మొత్తం ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్,బస్వరాజు శిరీష శ్రీమాన్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,మాజీ కార్పొరేటర్లు తత్తెరి లక్ష్మణ్, దామెర సర్వేశం,బిల్ల శ్రీకాంత్,జన్ను రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటాల రాజు, చాగంటి శ్రీనివాస్,కోదాటి అనిల్,కరాటే ప్రభాకర్, సందెల దామోదర్, జంజీరాల వేణు,బోలుగోడ్డు శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కుసుమ వరుణ్,తోట బాలరాజు,బుర్ర నటరాజ్, జన్ను వేణు,చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



నమస్తే హైదరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు. చంద్రమాస పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రోజున షడ్రుచులు పులుపు,చేదు,తీపి,కారం,ఉప్పు,ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు. తెలుగు సంవత్సరం ఆరంభం రోజున ఆరు రుచులతో కూడిన పచ్చడిని సేవించడం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ పర్వదినాన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,పంచాగ శ్రవణం,కవి సమ్మేళనాలలో పాల్గొనడం వల్ల శుభం కలుగుతుందన్నారు.శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికి మరిన్ని శుభాలు కలుగాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు



నమస్తే హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాధి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు.ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు.షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ,కొత్త లక్ష్యాలకు,కొత్త ఆలోచనలకు,ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు.ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు,ఆనందాలు నిండాలని అభిలాషించారు.ఈ'శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని,రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని ఎమ్మెల్యే నాగరాజు కోరుకున్నారు.

## సెలవు దినాల్లో కూడా ఎల్ఆర్ఎస్ చెల్లింపులకై ప్రత్యేక కౌంటర్

### పురపాలక సంఘం కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్

నమస్తే హైదరాబాద్ :సెలవు దినాల్లో సైతం ఎల్ఆర్ఎస్ చెల్లింపుల కోసం పురపాలక సంఘంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పురపాలక సంఘం కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ తెలిపారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుదీర్ కుమార్ మాట్లాడుతూ ఆస్థి పన్నులు,నల్లా బిల్లులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆన్లైన్ పేమెంట్ చెల్లింపుకు సంబంధించి తేదీ30 నాడు ఉగాది పండగ,తేది 31 నాడు రంజాన్ పండుగ సెలవు దినములలో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు కౌంటర్ లో ఆస్థి పన్నులు,నల్లా బిల్లులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పేమెంట్లు చెల్లించాలని కోరారు.ఆస్తి పన్నులు,నల్ల పన్నులు,ట్రేడ్ లైసెన్స్, ఎల్ఆర్ఎస్ ఫీజులు సకాలంలో చెల్లించి వర్ధన్నపేట పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



## పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతా

### శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని సుందరీకరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు.ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా,ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థానిక నిరుద్యోగ యువత ఉపాధించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.అలాగే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంకు సుందరీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రంనకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని,ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ





పనులు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా,ప్లేస్మెంట్స్,ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి,రీజినల్ సెంటర్ హెడ్ సవీన్ రెడ్డి,హనుమకొండ ఇండస్ట్రీస్ జీఎం నవీన్,ఆర్డీవో నారాయణ, అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగు నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నమస్తే హైదరాబాద్ :పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు.ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు.ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు.ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు,ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ :వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ 10వ డివిజన్ లోని మచిలీ బజార్, నబీఖాన వద్ద డివిజన్ లో 75 లక్షలతో రోడ్లు, డ్రైనేజ్ పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని 10వ డివిజన్ ను కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే డివిజన్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇకముందు కూడా ఇంకెన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని అన్నారు.దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్,సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్



వరంగల్ కు మరిన్ని నిధులు తీసుకొచ్చి వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు.అనతరం మత్య శాఖ సొసైటీ హన్మకొండ అధ్యక్షులు కత్తెర సారంగపాణి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో 7 వ డివిజన్ కార్పొరేటర్ వేముల వాసు,డివిజన్ అధ్యక్షుడు శోభనబోయిన కుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్ నజీమ్ జిహాన్,నజీర్ బాయ్,గంగు ఉపేంద్ర శర్మ, అంబటి మహేందర్,పల్లం రమేష్,మాడిశెట్టి సతీష్, బొంత రాఘవులు,జాఫర్ ఖాన్,షేక్ యాకూబ్, సంపతి కృష్ణ,ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,డివిజన్ వాసులు, పాల్గొన్నారు.



## వికోట అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన జావేద్ భాషా

నమస్తే హైదరాబాద్ :వికోట అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా జావేద్ భాషా శనివారం బాధ్యతలు స్వీకరించారు.వికోట మండలంలో ఎస్ఐ గా పనిచేసిన ఎస్ఐ బాబు కుప్పంకు బదిలీ అయ్యారు.కాగా ఆయన స్థానంలో అనంతపురం టూ టౌన్ నుంచి జావేద్ భాషా బదిలీపై వచ్చారు.శనివారం ఉదయం ఆయన స్టేషన్ లో ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ జావేద్ భాషా మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని,ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోనని స్పష్టం చేశారు.ప్రజలు తమ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు గాని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియు సురేఖ



**నమస్తే హైదరాబాద్ :** :ప్రజలు తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఆదరిస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం సంతరించుకోనుందని టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియు సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించి 43 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియు సురేఖ ఆవిష్కరించారు.అనంతరం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ మరియు సురేఖ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు.ఎంతోమంది రాజకీయ చైతన్యంతో ప్రజాప్రతినిధులుగా,ఎమ్మెల్యే, ఎంపీలుగా,మంత్రులు గా పని చేసే అవకాశం తెలుగుదేశం ద్వారా లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వాణిజ్య విభాగం మాజీ అధ్యక్షులు సెల్ అధ్యక్షులు ఎలగందుల రవీందర్ గుప్తా,డివిజన్ అధ్యక్షులు కటకం కుమార్ స్వామి,వర్ధన్నపేట మండల నాయకులు మునుకుంట్ల దేవేందర్,ఐనవోలు మండల నాయకులు అరూరి కుమారస్వామి,వర్ధన్నపేట మండల నాయకులు బంక సందీప్,చాడ కరుణాకర్, రమేష్,సృజిత్,ఏలియా,కంజర్ల బాబు,వేణు,ఎండి అఫ్జల్,కుమార్,ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆసుపత్రిని ప్రక్షాళన చేయండి

### తక్షణమే సమస్యలు పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు
### అడిషనల్ D.M.E పోస్ట్ ని భర్తీ చేయాలి
### పూర్తిస్థాయి సూపరింటిండెంట్‌ను నియమించాలి
### ఆక్సీజన్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి
### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**నమస్తే హైదరాబాద్ :** :పేదలకు అత్యంత ముఖ్యమైన ఎంజీఎం ఆస్పత్రిని యుద్ధప్రాతిపదికన ప్రక్షాళన చేయాలని,వెంటనే తగిన నిధులు కేటాయించి సమస్యల్ని పరిష్కరించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంజీఎంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద కు జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.

అనంతరం కలెక్టర్ తో గంట రవికుమార్ మాట్లాడుతూ ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందన్నారు. ఆస్పత్రిలో సరిపడా బెడ్లు,వీల్‌చైర్లు,స్ట్రేచర్లు లేవని వాపోయారు.దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా,వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందన్నారు.ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు.ఎంజీఎంకు ఇంచార్జ్ సూపరింటెండెంట్ తోనే కాలం వెల్లదీస్తున్నారని,దాంతో వైద్యులు,సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2డి, ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు.సిటీ%-%ఎంజోగ్రామ్,ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు.ఏఎంసీ,ఆర్‌సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు.ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని,పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు.ఎంజీఎంలో వైద్య సేవలు అధ్వానంగా మారినా,పేదలు పడరానిపాట్లు పడుతున్నా



జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలుగా చూస్తూ ఉన్నారని రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని మండిపడ్డారు.అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని,పైకప్ప నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో కొందరు ఇంటినుంచి తెచ్చుకుంటున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్,డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకుల రఘునారెడ్డి,మాచర్ల దీన్ దయాల్,గడల కుమార్,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్,వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కళేబాలకు తరలిస్తున్న గోవులు

### రక్షించిన బజరంగదళ్,ఏబీవీపీ,బీజేపీ యువ మోర్చా,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు



**నమస్తే హైదరాబాద్ :** :అక్రమంగా కళేబాలకు తరలిస్తున్న గోవులను బజరంగదళ్, ఏబీవీపీ,బీజేపీ యువ మోర్చా,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు రక్షించారు.శనివారం జఫర్ ఘండ్ మండల కేంద్రం నుండి వర్ధన్నపేట పట్టణ కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న ఆవులు, ఎడ్లను రెండు టాటా ఏసీలలో తరలిస్తుండగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వాటిని అడ్డుకొని పోలీసు వారికి సమాచారం అందించి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.ఒక్కొక్క టాటా ఏసీలో స్థాయికి మించి ఆరు వారు గోవులను కాళ్లు కట్టేసి, ఒకదానిపై ఒకటి పడేసి కొమ్ములు విరిచి తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ పశువులు నరకయాతన అనుభవిస్తున్న పట్టించుకోకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని దీనిపై ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చిన ఎన్ని నిబంధనలు పెట్టినా గాని ఈ అక్రమ రవాణా ఆగడం లేదని నాయకులు వాపోయారు. దీనికి సంబంధించిన కేసును ఎఫ్ఐఆర్ చేసి పశువులను మల్లెపాక అనిల్ కు సంబంధించిన పాల డైరీలో వారు నూతనంగా ఏర్పాటు చేసిన బృందావన గోశాలకు తరలించారు.కానీ అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన గోషాలలో సరైన వసతులు పూర్తిస్థాయిలో లేని కారణంగా వాటిని సురక్షితమైన తొర్రూరులోని మరో గోశాలకు పంపించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామ,బోయినపల్లి దేవేందర్,విశ్వహిందూ పరిషత్ జిల్లా బాధ్యులు రాజు,జిల్లా గోరక్ష ప్రముఖ నాగరాజు,ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్,శ్రీశాంత్ బజరంగదళ్ శ్రీశాంత్,సాయికిరణ్,యువమోర్చా నాయకులు శ్రవణ్ కుమార్,పెందోట మహంత్,తదితరులు పాల్గొన్నారు.





## ఇంజనీరింగ్ కళాశాలను శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ లోనే ఏర్పాటు చేయాలి

### బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కరీంనగర్ నగర అధ్యక్షులు బొంకూరి మోహన్

**నమస్తే హైదరాబాద్ :** శాతవాహన యూనివర్సిటీకి మంజూరైన ఇంజనీరింగ్ కాలేజీ హుస్నాబాద్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదని వెంటనే ప్రభుత్వం ఉత్తర్వులు రద్దు చేసి శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ లోనే ఇంజినరింగ్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కరీంనగర్ నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరీంనగర్ లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది కానీ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ కేంద్రంగా కాకుండా హుస్నాబాద్‌లో నెలకొల్పడం సరైన నిర్ణయం కాదని కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతమున్న ఇంజనీరింగ్ కళాశాలలన్నీ ప్రైవేట్ యాజమాన్యంలోనే నడుస్తున్నాయి,శాతవాహన యూనివర్సిటీకి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని విద్యార్థి సంఘాలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్




చేస్తున్నాయి.ప్రస్తుతం జారీ అయిన ఉత్తర్వుల్లో ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీలో కాకుండా హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు.హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోనే ఉన్నప్పటికీ నియోజకవర్గం ముఖ్యంగా,మండల కేంద్రం సిద్దిపేట జిల్లాలో ఉన్నాయి.హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఆ నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా రెండు మండలాలు హన్మకొండ జిల్లాలో,రెండు మండలాలు కరీంనగర్ జిల్లాలో, మూడు మండలాలు సిద్దిపేట జిల్లాలో ఉన్నాయి. శాతవాహన యూనివర్సిటీలోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పితే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది.జిల్లా కేంద్రంలో కళాశాల ఉంటే విద్యార్థులకు వసతి సౌకర్యం దొరకడం సులువవుతుంది.హుస్నాబాద్‌లో కళాశాల ఏర్పాటు చేస్తే అక్కడ సీటు పొందే విద్యార్థులకు వసతి, రవాణా తదితర సమస్యలు ఎదురవుతాయి యూనివర్సిటీ 200 ఎకరాల స్థలంలో ఉన్నది.విద్యార్థులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేసే వీలుంటుందని క్యాంపస్ లోనే కళాశాల ఏర్పాటు చెయ్యాలన్నారు.యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్‌లో ఏర్పాటు చేయడాన్ని విద్యార్థులు,జిల్లా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.ఇప్పటికైనా తన నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చుకోవాలి.కరీంనగర్ జిల్లాలో ఆరు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి కాబట్టి ఇక్కడే ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేస్తే ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది,మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉమ్మడి జిల్లాకు చెందిన శాసనసభ్యులు మీరు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ ఆవరణలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన చేసి మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు గారిని అడ్డుకుంటాము అధికారముందని తరలిస్తే చూస్తూ ఊరుకోం శాతవాహన యూనివర్సిటీకి లా కళాశాలతోపాటు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసి లా కళాశాల ఇక్కడ, ఇంజనీరింగ్ కళాశాల హుస్నాబాద్‌లో ఎలా ఏర్పాటు చేస్తారు.దీన్ని జిల్లా ప్రజలెవరూ హర్షించరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు సముద్రాల ఓంకార్, సయ్యద్ షోహైల్,మడిశెట్టి అజయ్ కుమార్, నాయిని అన్వేష్,మామిడిపల్లి సాయి కుమార్, పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు మండల అధ్యక్షుడు శ్రీరాములు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగు ప్రజలందరికీ శ్రీ విశ్వా వసునామ సంవత్సర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారందరికీ ఎంతో ప్రీతికరమైనదనీ అన్నారు. ఉగాది తోనే మనకు సంవత్సరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు ఆనందంతో పాటు సిరి సంపదలు సంపాదించాలని భగవంతుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన పల్ల సుందర్ రాంరెడ్డి




దేవరుప్పుల( నమస్తేహైదరాబాద్) :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రంరెడ్డి దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు విశ్వా వసునామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలందరికీ మేలు జరగాలని పల్ల సుందర్ రం రెడ్డి ఆకాంక్షించారు. పక్రుతితో మమేకమై వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పరం సహకారం ప్రేమభిమానలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వది మనమన్నారు. సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను సుందర్ రాం రెడ్డి ప్రార్థించారు. రైతులు తమ వ్యవసాయం పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని వ్యవసాయ నామ సంవత్సర ఉగాది నిలుస్తుందని చెప్పారు.

## ఘట్కేసర్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన లావణ్య వెంకట్ నారాయణ



ఘట్కేసర్ మార్చ్ 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని వెంకట్ నారాయణ సతీమణి ఉరి లావణ్య( కాంగ్రెస్ పార్టీ వార్డు మహిళా ప్రెసిడెంట్) ఘట్కేసర్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉగాది పండుగ పచ్చడి వలే మన జీవితం కూడా కష్టనష్టాలు సుఖ దుఃఖాల తో ఉంటాయని, అన్నిటిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు.

## ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కొమ్మిడి శిరీష మహిపాల్ రెడ్డి



ఘట్కేసర్ మార్చ్ 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు మహిపాల్ గౌడ్, సతీమణి శిరీష ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రతి ఒక్కరికి అండదండగా ఉంటుందని, ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా మీకు ఏ కష్టం వచ్చినా బిజెపి పార్టీ నుండి అందరికీ మద్దతు ఉంటుందని, ఏ బాధ ఉన్న మా దగ్గరికి వచ్చి తెలుపగలరు, మా వంతు సాయం మేము చేస్తామని అని అన్నారు.

## ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆలేరు మార్చి 29 (నమస్తే హైదరాబాద్):ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర మరియు ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

ఈ విశ్వవసునామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలని, శ్రీ విశ్వవసునామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని, సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు వారి ఆశలు,ఆశయాలు నెరవేరాలని రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



## ఘట్కేసర్ మండల ప్రజలకు శ్రీ విశ్వవసునామ ఉగాది శుభాకాంక్షలు వినోద్ కుమార్

పోచారం మార్చి 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ ఉమ్మడి ఘట్కేసర్ మండల ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వవసునామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలని, ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వవసునామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని, సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు వారి ఆశలు,ఆశయాలు నెరవేరాలని అని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఈ ఉగాది సందర్భంగా ప్రారంభించడం హర్షణీయమని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.




## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ ఉగాది శుభాకాంక్షలు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయ పండగ ఉగాది సందర్భంగా శుభాకాంక్షలు. శోభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలి. తెలుగు లోగిళ్లు కొత్త శోభ సంతరించుకోవాలి. కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నవ్యోత్సాహంతో ఉగాది జరుపుకోవాలి" అని విప్ గాంధీ ఆకాంక్షించారు.



## ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి మార్చి 29 (నమస్తే హైదరాబాద్):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర మరియు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వవసునామ తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ విశ్వవసునామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలని, శ్రీ విశ్వవసునామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని, సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు వారి ఆశలు,ఆశయాలు నెరవేరాలని రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



# సినిమా



## ఎంగేజ్‌మెంట్ చేసుకున్న త్రిష!

సినిమా ఇండస్ట్రీలో త్రిషది సుదీర్ఘ ప్రస్థానం అని చెప్పుకోవచ్చు. గత 20 ఏళ్లుగా ఆమె హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఉంది. 40 ఏళ్ల వయసు దాటినా ఇప్పటికీ అదే అందం, అభినయంతో ఆడియెన్స్ ను అలరిస్తూనే ఉంది. ఈ అందాన్ని చూసి టీనేజ్ అమ్మాయిలు, కుర్ర హీరోయిన్లు సైతం కుళ్లుకుంటారంటే అతి శయోక్తి కాదు. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు కొన్ని రూమర్లు వినిపిస్తుంటాయి. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. అయితే అవన్నీ రూమర్లు గానే మిగిలిపోయాయి. ఇప్పుడు మరోసారి త్రిష పెళ్లి వార్తలు తెరమీదకు వచ్చాయి. దీనికి కారణం సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలే. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషినల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీరలో ఎంతో అందంగా కనిపించింది. ఇక శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది. ఈ ఫొటోలకు ' ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది' అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది.త్రిష షేర్ చేసిన ఈ పోస్ట్, ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఈ పోస్ట్ తో త్రిష అసలు ఏం చెబుతోంది? అంటూ అభిమానులు తల గొక్కుంటున్నారు. త్రిష గుడ్ న్యూస్ చెప్పనుందా? తనకు కాబోయే వాడితో ఎంగేజ్ మెంట్ చేసుకుందా? అని మరికొందరు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అలాగే త్రిష ముఖంలో పెళ్లి కళ కనిపిస్తుందంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ ఫొటో వెనక ఉన్న పరమార్థం ఏమిటో త్రిష నే చెప్పాలి.



## బెల్లంతో చేసే పిండివంటలు లాగించేస్తున్నారా.. ఈ వ్యాధులు ఉన్నవారు జాగ్రత్త..



చాలా మంది చక్కెరకు బదులుగా బెల్లాన్ని తీసుకోవడం ఎంతో ఆరోగ్యమని భావిస్తుంటారు. అందుకే టీ, కాఫీల్లోనూ బెల్లంతో చేసుకుంటుంటారు. బెల్లం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. అందుకే అనాదిగా మన ఆహారంలో దీనికి ఎంతో ముఖ్యమైన స్థానం ఇచ్చారు. కానీ ఇప్పుడు బీపీ, షుగర్, కిడ్నీ వ్యాధుల వంటి దీర్ఘకాలిక మొండి రోగాల కారణంగా చాలా మంది ఈ తీపి పదార్థాలకు దూరమవుతున్నారు. అయితే, షుగర్ పేషెంట్లు, కిడ్నీ వ్యాధులు ఉన్నవారు ఈ బెల్లాన్ని తింటే ప్రమాదమా.. లేక ఇది కేవలం అపోహ మాత్రమేనా అనే విషయాలపై వైద్యనిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. స్వీట్లు, పిండి వంటల తయారీలో విరివిగా వాడే బెల్లం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ప్రతి రోజూ భోజనం తర్వాత చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకోవాలని పెద్దవాళ్లు చెప్తుంటారు. ఇందులో కాల్షియం, ఐరన్ పుష్కలంగా లభిస్తుంది.వీరు తీసుకుంటే ఏమవుతుంది..

పంచదారతో పోలిస్తే బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఇందులో కూడా సహజమైన చక్కెరలుంటాయి. ఇది ఎక్కువగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, డయాబెటిస్‌కు దారి తీస్తుంది. డయాబెటిస్ ఉన్నవారిలో కిడ్నీలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బెల్లంలో పొటాషియం ఉండటంతో, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నవారికి అది అధికంగా ఉంటే హానికరంగా మారవచ్చు. అందువల్ల, కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లాన్ని తీసుకునే ముందు డాక్టర్‌ను సంప్రదించడం ఉత్తమం.మోతాదు మించకూడదు..

మీకు ముందే ఈ వ్యాధులు ఉంటే బెల్లాన్ని అతి మోతాదులో తీసుకోకూడదు. రోజుకు 1-2 టేబుల్ స్పూన్ల బెల్లం తీసుకోవడం సాధారణంగా సురక్షితం. డయాబెటిస్ ఉన్నవారు తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవాలి. బెల్లం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే అవకాశం ఉన్నందున, డయాబెటిస్, కిడ్నీ సమస్యలు ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించాలి. పొటాషియం స్థాయిలు పెరిగితే సమస్యలు రావచ్చు కాబట్టి, కిడ్నీ వ్యాధిగ్రస్తులు వైద్య నిపుణుల సూచన మేరకు బెల్లం తీసుకోవడం ఉత్తమం. పిండివంటల్లోనూ నాణ్యమైన బెల్లాన్ని మాత్రమే వినియోగించాలి. రసాయనాలు కలపని, సహజమైన బెల్లం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

## అదిరిపోయిన హోండా ఈవీ స్కూటర్.. ఫస్ట్ అండ్ బెస్ట్ రివ్యూ ఇదే..!



హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ మార్కెట్ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఎంట్రీ లెవల్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంగా ఉంది. ఈ స్కూటర్‌ను ఇటీవల బెంగళూరులోని రద్దీగా ఉండే వీధుల్లో టెస్ట్ రైడ్ నిర్వహించారు. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ స్థిర 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ ఎకో మోడ్‌లో 80 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ బ్యాటరీని 80 శాతం ఛార్జ్ చేయడానికి 4.5 గంటలు, పూర్తిగా ఛార్జ్ చేయడానికి 6.5 గంటలు పడుతుంది. అయితే ఈ స్కూటర్‌కు ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ అందుబాటులో లేదు. క్యూసీ-1 ఈవీ స్కూటర్ రెండు మోడ్‌లలో వస్తుంది. ఎకో, స్టాండర్డ్ మోడ్స్‌లో ఈ స్కూటర్‌పై దూసుకుపోవచ్చు క్యూసీ-1 ఎకో మోడ్‌లో 30 కిమీ గరిష్ట వేగంతో, స్టాండర్డ్‌లో 50 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోవచ్చు. వంద శాతం చార్జింగ్‌తో 49.1 కిలోమీటర్ల ప్రయాణించేసరికి 13 శాతాని చేరిందని రివ్యూవర్స్ చెబుతున్నారు. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ 1.8 కేడబ్ల్యూ బీఎల్‌డీసీ హబ్-మౌంట్ మోటారుతో పట్టణ రైడర్లను ఆకట్టుకునే విధంగా ఈ స్కూటర్‌ను డిజైన్ చేశారని రివ్యూవర్స్ పేర్కొంటున్నారు. ఈ స్కూటర్ మోటర్ ద్వారా సింపుల్‌గా గంటకు  40 నుంచి 50 కిమీ వేగంతో దూసుకుపోవచ్చని పేర్కొంటున్నారు. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ సీటు ఎత్తు 769 ఎంఎంగా ఉంది. అందువల్ల 5 అడుగుల ఎత్తు ఉన్న రైడర్లకు ఫ్లాట్ ఫూటింగ్ సమస్య ఉండదు. క్యూసీ-1 రెండు యాక్సిల్స్ వద్ద డ్రమ్ బ్రేక్‌లతో వస్తుంది. మృదువైన రైడింగ్‌ను ఈ స్కూటర్ ద్వారా పొందవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ ఫ్రంట్-ఎండ్ డిజైన్ బాగా ఇంటిగ్రేటెడ్, సొగసైన ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్ యూనిట్‌తో ఫ్లష్‌గా ఉంది. ఫెండర్‌లో బ్లాక్ పైపింగ్ వల్ల డ్యూయల్ టోన్ టచ్‌తో ఆకర్షిస్తుంది. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ ఐదు రంగుల్లో అందుబాటులో ఉంది. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ మొత్తం మార్కెట్‌లో కనీసం 50 శాతానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ స్కూటర్ ఐదు అంగుళాల కలర్డ్ ఎల్‌సీడీ స్క్రీన్‌తో వస్తుంది. ఇందులో చార్జింగ్ స్టేటస్, ట్రిప్, ఓడోమీటర్, వేగాన్నిచూడవచ్చు. అండర్ సీటు కింద నిల్వ స్థలం 26 లీటర్లుగా ఉంది. హాఫ్ హెల్మెట్‌తో పాటు ఇతర వస్తువులను ఉంచడానికి స్థలం ఉంటుంది. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ బ్యాటరీ, వాహనంపై 3 సంవత్సరాలు లేదా 50,000 కిలోమీటర్ల వారంటీని అందిస్తుంది. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ ధర రూ. 90,000 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. హోండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ ఏథర్ రిజ్టా, ఓలా ఎస్1 ఎయిర్, టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్, వంటి స్కూటర్లకు గట్టి పోటీనిస్తుంది.

## టాస్ గెలిచిన ముంబై.. హార్దిక్ ఎంట్రీతో తగ్గేదేలే అంటోన్న ముంబై




ఐపీఎల్ 2025 9వ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరుగుతోంది. ముంబై టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా తిరిగి వచ్చాడు. నిషేధం కారణంగా అతను మొదటి మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. 2022లో, హార్దిక్ కెప్టెన్సీలో గుజరాత్ టీం ఛాంపియన్‌గా నిలిచింది.ఈ సీజన్‌లో గుజరాత్ తమ తొలి మ్యాచ్‌ను పంజాబ్ కింగ్స్‌తో ఆడింది. అక్కడ పంజాబ్ 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. అదే సమయంలో, ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇటువంటి పరిస్థితిలో, రెండు జట్లు ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా ప్రస్తుత సీజన్‌లో తమ ఖాతాను తెరవాలని కోరుకుంటున్నాయి. ఇరు జట్లు:ముంబై ఇండియన్స్ ప్లేయింగ్ %శ×%: రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), తిలక్ వర్మ, నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, ముజీబ్ ఉర్ రెహమాన్, సత్యనారాయణ రాజు.గుజరాత్ టైటాన్స్ ప్లేయింగ్ %శ×%: శుభమన్ గిల్(కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్(కీపర్), షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, షారుఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, కగిసో రబడ, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ.ముంబై ఇండియన్స్ ఇంపాక్ట్ ప్లేయర్స్: రాబిన్ మింజ్, అశ్వని కుమార్, రాజ్ బావా, కార్బిన్ బాష్, విల్ జాక్స్. గుజరాత్ టైటాన్స్ ఇంపాక్ట్ ప్లేయర్స్: మహిపాల్ లోమ్రోర్, గ్లెన్ ఫిలిప్స్, ఇషాంత్ శర్మ, అనుజ్ రావత్, వాషింగ్టన్ సుందర్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..